**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.31-10-2018.**

**భార్యను హత్యచేసిన కేసులో నిందితునకు యావజ్జీవ కఠిన ఖారాగార జైలు శిక్ష మరియు జరిమానా విధించిన న్యాయస్థానం**

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని **పెనమలూరు పోలీస్‌స్టేషన్‌లో నమోదైన క్రైం.నెం.600/2016 సెక్షన్ 498 (ఎ), 302 ఐ.పి.సి కేసులో** నిందితుడైన కళింగపట్నం అనిల్(28)పై ది.31.10.2018న మహిళా సెషన్స్ న్యాయస్థానంలో నేరం రుజువైనందున నిందితునకు యావజ్జీవ కఠిన ఖారాగార జైలు శిక్ష మరియు రూ.1,500 జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి విజయవాడ, పెనమలూరు మండలం, యనమలకుదురు గ్రామంలో నివాసం ఉండే కళిగపట్నం అనురాధాకు సుమారు 7 సంవత్సరాల క్రితం పై నిందితుడు అయిన అనిల్‌తో వివామం జరగగా వారికి ఒక పాప మరియు బాబు సంతానం కలరు, తన భర్త అయిన అనీల్ ప్రతిరోజు మధ్య త్రాగి వచ్చి అనురాధాను అనుమానిస్తూ శారీరకంగాను మానసికంగాను వేదిస్తుండగా ది.08.10.2016వ తేది రాత్రి సమయంలో అనురాధా నిద్రించు చుండగా అనీల్ మద్యంసేవించి వచ్చి అనురాధాతో గొడవపడి అమెను చంపాలనే ఉద్దేశ్యంతో బలంగా గొంతు నులిమి చంపి పారిపోవడం జరిగినది.

ఈ క్రమంలో మృతురాలి అన్నయ్య అయిన బెల్లంపల్లి అజయకుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెనమలూరు పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె.దామోదర్ గారు కేసు నమోదు చేసి కేసును దర్యాప్తు చయడమైనది. దర్యాప్తులో భాగంగా నిందితుడైన కళింగపట్నం అనిల్(28)ను ది.14.10.2016న అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసులో నిందితుడైన కళింగపట్నం అనీల్(28)పై ది.31.10.2018న నేరం రుజువు కావడంతో మహిళా సెషన్స్ కోర్టు జడ్జి శ్రీమతి ఎమ్.భబిత గారు నిందితునకు యావజ్జీవ కఠిన ఖారాగార జైలు శిక్ష మరియు రూ.1,500 జరిమానా విధిస్తూ తీర్పు నివ్వడం జరిగింది. ఈ కేసును ప్రాసిక్యూషన్ తరుపున శ్రీ గరిమెళ్ళ దైవప్రసాద్ గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో 8 మంది సాక్షులను విచారించడం జరిగింది.

---xx---